

ధరల మోత

- భారీగా పెరిగిన కూరగాయల ధరలు
- సలసల కాగుతున్న వంట నూనెల రేట్లు

జగిత్యాల, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి) : ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదలు కూరగాయల ధరల పై ప్రభావం చూపుతున్నాయి. వర్షాలకు ముందు ఉన్న ధరలతో పోలిస్తే ప్రస్తుతం రెట్టింపు ధర పలుకుతున్నాయి. వేసవితో పోలిస్తే ప్రస్తుత తరుణంలో కూరగాయల ధరలు తక్కువగా ఉంటాయి. కానీ వర్షాలు, వరదలు కారణంగా స్థానికంగా సాగుచేసిన కూరగాయలు, ఆకుకూరల పంటలు దెబ్బతిన్నాయి. దీనికి తోడు వరదల కారణంగా ఇతర ప్రాంతాల నుంచి జిల్లాకు రవాణా ఇబ్బందికరంగా మారింది. వాహనదారులు జిల్లాకు రావడానికి ఇష్టప డడం లేదు. ఇలా రకరకాల కారణాలతో కూరగాయల ధరలు రెట్టింపయ్యాయి. గత నెల చివరలో కూరగాయల మార్కెట్లో కిలో రూ. 40 ఉన్న చిక్కుడుకాయ ధర ప్రస్తుతం రూ. 100 కు చేరింది. ఇలా అన్ని రకాల కూరగాయలు పెరగగా ఆకుకూరల పరిస్థితీ అలాగే ఉంది. ఇక మున్సిపల్ మార్కెట్‌లతో పోలిస్తే పలు ప్రైవేటు మార్కెట్లలో ధరలు మరింత ఎక్కువగా పలుకుతుండడంతో పేద, మధ్యతరగతి వర్గాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.

● ధరలు పైపైకి...

కూరగాయలకు తోడు ఆకుకూరల ధరలు కూడా ఆకాశాన్ని అంటు తున్నాయి. టమాటాలు కిలో రూ. 40, క్యారెట్ రూ 80, కాకరకాయ రూ. 80, బీరకాయలు రూ. 80, బెండకాయలు రూ. 40, వంకాయలు కిలో రూ. 50, గోరు చిక్కుడు కాయ రూ. 60, ఉల్లి ఆకు రూ. 50, క్యాబేజీ కిలో రూ. 50, నిమ్మకాయలు రూ. 100, మిరపకాయలు రూ. 40, బచ్చలికూర రూ. 50, పాలకూర రూ. 60, చుక్కకూర రూ. 80, తోటకూర రూ. 60, గోంగూర రూ. 30 పలుకుతోంది. కొత్తమీర కిలో రూ. 240 ధర పలుకుతోంది. దీంతో ఆకుకూరలు కూడా కొనే పరిస్థితి లేక ప్రజలు ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు.

● కస్టమ్స్ డ్యూటీ విధించడంతో...

ముడి పామాయిల్, సోయా, సన్ ఫ్లవర్ ఆయిల్‌పై 20 శాతం బేసిక్ కస్టమ్స్ డ్యూటీ విధిస్తూ ఇటీవల కేంద్రం నిర్ణయం తీసుకుంది. శుద్ధి చేసిన నూనెలపై ఉన్న దిగుమతి సుంకాన్ని 12.5 శాతం నుంచి 32.5 శాతానికి పెంచారు. అయితే విదేశాల నుంచి నూనెలు దిగుమతి అయిన తర్వాత రిఫైనరీలకు చేరుకొని, అక్కడ శుద్ధి చేసిన అనంతరం ప్యాకింగ్ పూర్తయి మార్కెట్‌లోకి రావడానికి కనీసం వారం రోజులు పడుతుంది. కానీ వ్యాపారులు మాత్రం ముందస్తుగానే ధరలు పెంచేశారు. రూ. 108 లీటర్ ఉన్న సన్‌ఫ్లవర్ రూ. 130, లీటర్ రూ. 95 ఉన్న పామాయిల్ రూ. 115, లీటర్‌కు రూ. 100 ఉన్న కాటన్ ఆయిల్ రూ. 120, రూ. 170 ఉన్న పల్లి నూనె రూ. 210, మామూలు లోకల్ నూనెలు రూ. 100 నుంచి 120కి పెంచేశారు. ముందస్తుగానే నూనె ధరలు పెంచడంపై వినియోగదారులు భగ్గుమంటున్నారు.

● జోరుగా కల్తీ నూనెల దందా..

మార్కెట్‌లో కల్తీ నూనెల దందా జోరుగా కొనసాగుతోంది. వేరుశన గింజలు కొని గానుగాడిస్తే లీటర్ పల్లి నూనె ధర రూ. 300 పై చిలుకు పడుతుంది. కానీ మార్కెట్‌లో వేరుశనగ నూనె పేరిట రూ. 210కు విక్రయిస్తున్నారు. అంటే దానిలో కల్తీ ఉన్నట్లేనని వినియోగదారులంటున్నారు. సన్‌ఫ్లవర్ నూనెది అదే పరిస్థితి. ఇక రూ. 100కు లీటర్ చొప్పున అమ్ముతున్న నూనెలు దేని నుంచి తయారవుతున్నాయో తెలియదని వినియోగదారులు వాపోతున్నారు. ఇష్ట మొచ్చిన కల్తీ నూనెలు వాడడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు ఏర్పడుతున్నాయని వాపో తున్నారు. అయితే నూనె గింజల సాగు తగ్గు తుండడం, వాటికి మద్దతు ధర ప్రకటించి మార్క్‌ఫెడ్ ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేసి సివిల్ సప్లై ద్వారా వంట నూనెలు పంపిణీ చేయాలన్న డిమాండ్ ప్రజల నుంచి వినిపిస్తోంది. రేషన్‌షాపులను సూపర్ మార్కెట్లుగా మారుస్తామన్న ప్రకటనలు నీటి మూటలుగా మరుతున్నాయి. కేవలం బియ్యం పంపిణీకి మాత్రమే రేషన్ దుకాణాలు పరిమితం అయ్యాయి.

ధరలు నియంత్రించాలి



రోజురోజుకు పెరుగుతున్న కూరగాయల ధరలు, నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించాలి. ధరలు పెరుగుతుండడం వల్ల సామాన్య, మధ్యతరగతి ప్రజలు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. నిత్యావసర, కూరగాయల ధరలు అందరికీ అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి.

- జక్క గంగమణి, సత్తక్కపల్లి, ఇబ్రహీంపట్నం మండలం

ధరలు రెట్టింపయ్యాయి



వర్షాలకు ముందు ఉన్న ధరతో పోలిస్తే ప్రస్తుతం రెట్టింపయ్యాయి. ఇక కాలనీలు, రహదారుల వెంట ధర మరింత అధికంగా పలుకుతోంది. యేటా ఈ సీజన్‌లో ఇంత ధరలను ఎప్పుడూ చూడలేదు. వేసవిలో అన్ సీజన్‌లో ఉండే ధరలు ఇప్పుడు పలుకుతున్నాయి. ఇదిలాగే కొనసాగితే మధ్య తరగతి, పేద వర్గాలకు ఇబ్బంది కరంగా మారుతుంది.

- కటుకం లత, గృహిణి మల్యాల

ఏం కొనేటట్టు లేదు



మంచి నూనెల ధరలు అకస్మాత్తుగా పెంచే శారు. ఇంట్లో పిండి వంటలు చేసుకునే పరిస్థితి లేదు. ఒకేసారి లీటర్‌కు రూ. 20 నుంచి రూ. 30 పెంచి అమ్ముతున్నారు. నూనె వంటలు చేద్దామంటే ఆందోళన కలుగుతోంది. మార్కెట్‌కు వెళ్లి ఏం కొందామన్న అగ్గిలా మండుతున్నాయి.

- మొగిలి ఉమ శ్రీ, బుగ్గారం, జగిత్యాల జిల్లా

ప్రభుత్వాసుపత్రుల్లో మెరుగైన సేవలు అందించాలి: కలెక్టర్



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు వైద్యులు అందుబాటులో ఉంటూ మరింత మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశించారు. బుధవారం పట్టణంలోని సమీకృత కలెక్టరే ట్ కార్యాలయంలో వైద్య ఆరోగ్య శాఖ, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మాతా శిశు సంరక్షణ కేంద్రం, ప్రభుత్వ ఆసుపత్రిల్లో బిల్డింగ్స్ సర్వీసెస్ ఇంప్రూవ్‌మెంట్ చేయాలని సూచించారు. షిఫ్టుల వారీగా పీఆర్‌వోలను నియమించి గర్భిణులకు సేవలందించాలని సూచించారు. కార్యక్రమంలో జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రి సూపరిటెండెంట్ రాములు, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మాదురి, ఆర్ఎండీఎస్ డాక్టర్ సుమన్‌రావు, ఆర్ఎంవో డాక్టర్ యాకుబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులు సమయపాలన పాటించాలి

మల్లాపూర్: రెవెన్యూ ఉద్యోగులు సమయపాలన పాటిస్తూ వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ సత్యప్రసాద్ సూచించారు. బుధవారం మల్లాపూర్ తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలోని రికార్డులు, ధరణి దరఖాస్తుల వివరాలు, సమస్యల పరిష్కారంలో తీసుకుంటున్న వాటి వివరాలను తహసీల్దార్ వీర్‌సింగ్‌ను అడిగి తెలుసుకున్నారు. కార్యాలయం పరిసరాలను పరిశీలించారు. మల్లాపూర్‌లోని గ్యాస్ ఏజెన్సీ నిర్వహణకుడు సరఫరా, అధిక ధరల వసూలుపై పలువురు సమస్యలను వివరించి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కార్యాలయానికి వచ్చే వారి సస్యలను పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. కలెక్టర్ వెంట మెట్‌పల్లి ఆర్డీవో శ్రీనివాస్, ఆర్ఐ రాజేష్, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

షరతులు లేకుండా
రైతు రుణమాఫీ చేయాలి

- జగిత్యాలలో బీఆర్ఎస్ నిరసన - కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత





కలెక్టరేట్‌కు వస్తున్న మాజీ మంత్రి కొప్పుల, బీఆర్ఎస్ నాయకులు, కలెక్టర్ సత్యప్రసాద్‌కు వినతిపత్రం ఇస్తున్న బీఆర్ఎస్ నాయకులు

జగిత్యాల, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): ఎలాంటి షరతులు లేకుండా రైతు రుణ మాఫీ అర్హులైన వారందరికీ వర్తింపజేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జగిత్యాలలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం పట్టణంలోని దరూర్ క్యాంపులో గల బీఆర్ఎస్ జిల్లా కార్యాలయం నుంచి కలెక్టరేట్ కార్యాలయం వరకు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు నేతృత్వంలో నిరసన ర్యాలీ నిర్వహించా రు. కలెక్టర్ సత్యప్రసాద్‌కు వినతిపత్రం అందజేయడానికి ప్రయత్నించారు. బీఆర్ఎస్ నేతలు ఒక్కసారిగా భారీసంఖ్యలో లోపలికి ప్రవేశించకుండా పోలీసులు బారీ కేడ్లు ఏర్పాటు చేశారు. దీంతో బారీకేడ్ల వద్ద బీఆర్ఎస్ నేతలు నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం కలెక్టర్ సత్యప్రసాద్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ నేతలు మాట్లాడారు. రుణ మాఫీ జరగని రైతులకు ప్రభుత్వం న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో ఎలాంటి షరతులు లేకుండా రుణ మాఫీ అమలు చేశామని గుర్తు చేశారు. ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ అంకెల గారడీగా ఉందని విమర్శించారు. కేవలం 40 శాతం రైతులకు మాత్రమే రుణమాఫీ అమలు చేసి ప్రభుత్వం చేతులు దులుపుకుందని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మొత్తం రైతులకు రుణమాఫీ చేశామంటున్నాడని, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు పలువురు మంత్రులు ఇగో ఇస్తాం..అదిగో ఇస్తాం అంటూ మాటలు చెబుతున్నారని ఎద్దేవా చేశారు. ఎన్నికల సమయంలో సుమారు 420 హామీలు ఇచ్చి ఇప్పటివరకు ఒక్క హామీ సైతం స్పష్టంగా నెరవేర్చకుండా ప్రజలను కాంగ్రెస్ పార్టీ తప్పుదోవ పట్టిస్తోందని ఆరోపించారు. కార్యక్రమంలో కోరుట్ల డాక్టర్ ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్, జడ్పీ మాజీ ఛైర్‌పర్సన్ దావ వసంత సురేశ్, మార్క్‌ఫెడ్ మాజీ ఛైర్మన్ లోక బాపురెడ్డి, డీసీఎంఎస్ ఛైర్మన్ ఎలాల శ్రీకాంత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, జిల్లాలోని జగిత్యాల, ధర్మపురి, కోరుట్ల, వేములవాడ, చొప్పదండి అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన పలువురు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రహదారుల మరమ్మతు పనులు త్వరగా చేపట్టాలి

ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

మల్యాల, సెప్టెంబరు 18: ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న రహదారులను మరమ్మతు చేపట్టాలని అధికారులకు ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం ఆదేశించారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించారు. దిగువ కొండగట్టులో వినియకుడిని దర్శించుకున్న అనంతరం తక్కళ్లపల్లి శివారులో ఇటీవలి వర్షాలకు దెబ్బతిన రహదారిని పరిశీలించారు. త్వరగా మరమ్మతు పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేసి విద్యార్థులతో మాట్లాడారు. తాటిపల్లి బాలికల గురుకుల పాఠశాలలో అదనపు డార్మిటరీల నిర్మాణానికి కృషి చేయనున్నట్లు ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం మల్యాల మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో సమావేశమయ్యారు. నాయకులు ఆనందరెడ్డి, ఆదిరెడ్డి, బత్తిని శ్రీనివాస్‌గౌడ్, ముత్యం శంకర్, ఆగంతపు వంశీధర్, నేరెళ్ల సతీష్‌రెడ్డి, మ్యాక లక్ష్మణ్, ముత్యాల నర్సింహరెడ్డి, శనిగారపు తిరుపతి, తిరుపతిరెడ్డి, హరినాథ్, ప్రశాంత్ పాల్గొన్నారు.



విద్యార్థులతో కరచాలనం చేస్తున్న ఎమ్మెల్యే

నిధులు మంజూరు చేయండి..

కొడిమ్యాల: మండల కేంద్రంలోని చిలుకవాగు సైడ్ వాల్ నిర్మాణానికి, అంబేద్కర్ సంఘం భవనానికి నిధులు మంజూరు చేయాలని అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకుడు కొత్తూరి స్వామి ఆధ్వర్యంలో నాయకులు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు గంగాధరలో జరిగిన ఓ కార్యక్రమంలో వినతిపత్రం అందించారు. స్పందించిన ఎమ్మెల్యే నిధుల మంజూరు చేస్తానని హామీ ఇచ్చినట్లు అంబేద్కర్ సంఘం నాయకులు తెలిపారు. కార్యక్రమంలో గుండు రాజుకుమార్, మాజీ ఎంపీటీసీ సురుగు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకుల దూమాల నర్సయ్య, నేరెళ్ళ మహేష్, ఎలగుర్తి రవి, ప్రభుదాస్, లక్ష్మణ్, రాజు, సాయి ఉన్నారు.

పారిశుధ్య పనులపై అలసత్వం వహిస్తే చర్యలు

కోరుట్ల రూరల్, సెప్టెంబరు 18 : పారిశుధ్య పనుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని అదనపు కలెక్టర్ గౌతమ్‌రెడ్డి అధికారులను హెచ్చరించారు. బుధవారం మండలంలోని నాగులపేటలో పారిశుధ్య పనులను అదనపు కలెక్టర్ గౌతమ్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామంలోని మురికి కాల్వలు, రోడ్లను పరిశీలన జరిపి అసంతృ ప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్యదర్శి శ్రీనివాస్ కు పలు సూచనలు సలహాల ను అందించారు. పారిశుధ్య పనులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. అనంతరం గ్రామపంచాయితీలోని రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణ, ఎంపీవో కృపాకర్ పాల్గొన్నారు.

కథలాపూర్: పారిశుధ్యం మెరుగుపై నిర్లక్ష్యం కనబరచవద్దని ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని అదనపు కలెక్టర్ గౌతమ్‌రెడ్డి సూచించారు. బుధవారం మండలంలోని తక్కళ్లపల్లి, సిరికొండ, బొమ్మెన గ్రామాల్లో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇంటింటికీ తిరిగి ప్రజలను వ్యక్తిగత పరిశుభ్రతపై చైతన్యపరచాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. మురికి కాలువల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లడంతో పాటు దోమల నివారణకు ఫాగింగ్ చేయాలని పేర్కొన్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఎంపీడీవో శంకర్, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ చంద్రశేఖర్ ఉన్నారు.



నాగులపేటలో పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

త్రికూటాలయ నిర్మాణానికి కృషి : విప్



లక్ష్మణ స్వామి దత్తతో ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్

గొల్లపల్లి, సెప్టెంబరు 18: మండంలోని ఇస్రాజ్‌పల్లిలో త్రికూటాలయ నిర్మాణానికి తనవంతు కృషి చేస్తానని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. బుధవారం గొల్లపల్లి మండలంలోని ఇస్రాజ్‌పల్లె గ్రామంలో త్రికూటాలయ నిర్వాహకులు బాలుసాని లక్ష్మణ స్వామి దత్త ఇంటిని లక్ష్మణ్‌కుమార్ సందర్శించారు. లక్ష్మణస్వామి దంపతులు విప్‌కు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. త్రికూటాలయ నిర్మాణ పనులు, పురోగతి గురించి అడిగి తెలుసుకున్నారు. ఆలయ నిర్మాణానికి తనవంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని హామీ ఇచ్చారు. త్రికూటాలయబ నిర్మాణానికి శ్రీకారం చుట్టిన లక్ష్మణ్ స్వామి దత్త దంపతులను ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామానికి చెందిన భైరం సుగుణ, అందె లక్ష్మి, చిర్ర నర్సయ్య ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందగా బాధిత కుటుంబాలను పరామర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ శాఖల అధ్యక్షులు నిశాంత్ రెడ్డి, మహేష్, ఏఎంసీ వైస్ ఛైర్మన్ రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ గంగాధర్, నాయకులు సాన కొమురయ్య, వెంకటేష్ గౌడ్, రాంరెడ్డి, శ్రీనివాస్, లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

మూడోరోజు ఘనంగా నిమజ్జన వేడుకలు



నిమజ్జనానికి తరలుతున్న గణనాథులు



జగిత్యాల క్రైం, సెప్టెంబరు 18: జై బోలో గణేష్ మహారాజ్‌కి జై ...గణపయ్యా.. వెళ్లి రావయ్యా.. మళ్లీ ఏడాదికి తిరిగి రావయ్యా.. అంటూ భక్తులు గణనాథునికి ఘనంగా వీడ్కోలు పలికారు. ఇలా జిల్లా కేంద్రంలో మూడో రోజు నిమజ్జన వేడుకలు కొనసాగాయి. మంగళవారం అర్ధరాత్రి సమయంలో నిమజ్జనానికి తరలించడంతో బుధవారం మధ్యాహ్నం వరకు వేడుకలు నిర్వహించారు. మూడోరోజు నిమజ్జన ఏర్పాట్లను కలెక్టర్ సత్యప్రసాద్ పర్యవేక్షించారు. ఆర్డీవో మధుసూదన్, కమిషనర్ సమ్మయ్య తదితరులు ఉన్నారు. జిల్లాకేంద్రంలో వాణినగర్ ధర్మశాల వద్ద ఏర్పాటు చేసిన వినాయకుడిని పల్లకీ ద్వారా ఊరేగింపు గా నిర్వహించి సాంప్రదాయ డప్పు, చప్పుళ్లు, కోలాటాల మధ్య చింత కుంట చెరువులో నిమజ్జనం చేశారు.

రాయికల్/గొల్లపల్లి: రాయికల్, గొల్లపల్లి మండలంలోని పలు గ్రామాల్లో వినాయక నిమజ్జన వేడుకలు ఘనంగా జరిగాయి. భాజా భజంత్రీలు, మంగళవాయిద్యాల నడుమ యువకులు, మహిళలు నృత్యాలు చేసుకుంటూ వెళ్లి గణపతులను ఊరి శివార్లలోని చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేశారు.

సమష్టి కృషితో ప్రశాంతంగా వినాయక నిమజ్జనం : ఎస్పీ




జగిత్యాల, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో సమిష్టి కృషితో ప్రశాంతంగా వినాయక నిమజ్జనోత్సవం ముగిసిందని ఎస్పీ అశోక్‌కుమార్ అన్నారు. బుధవారం పట్టణంలోని పోలీసు ప్రధాన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈనెల 7వ తేదీన ప్రారంభమైన గణేష్ నవరాత్రోత్సవాలు జిల్లా వ్యాప్తంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ప్రశాంతంగా జరిగాయన్నారు. విద్యుత్, మున్సిపల్, రెవెన్యూ శాఖలను సమన్వయం చేసుకుంటూ సమష్టి కృషితో నిమజ్జనాన్ని పూర్తిచేయడం జరిగిందన్నారు. గడిచిన 11 రోజులుగా జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు, క్షేత్ర స్థాయి సిబ్బంది చేసిన కృషి వల్ల ఉత్సవాలను విజయ వంతంగా ముగించు కున్నామన్నారు. ఇందుకు కృషి చేసిన అధికారులకు, సహకరించిన ప్రజలకు, వినాయక మండపాల నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఇనుపరాడ్లను దొంగిలించిన వారిపై పోలీసులకు ఫిర్యాదు

మానకొండూర్, సెప్టెంబరు 18 : మానకొండూర్ చెరువులో నిమజ్జనం చేసిన వినాయక విగ్రహాల ఇనుపరాడ్లను చోరీ చేసిన వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు కార్యదర్శి జున్నూతుల రేవంత్‌రెడ్డి తెలిపారు.





ఇందిరానగర్ వద్ద ఒకే రోజు మూడు ప్రమాదాలు

● వరుస ప్రమాదాలతో జనం ఆందోళన



రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ క్షతగాత్రులు


తిమ్మాపూర్, సెప్టెంబరు18: మండలంలోని ఇందిరానగర్ గ్రామం రాజీవ్ రహదారిపై బుధవారం ఒకే రోజు గంటల వ్యవధిలో మూడు రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇందిరానగర్‌కి చెందిన అలువాల శంకర్ తన ద్విచక్ర వాహనంపై కరీంనగర్‌కు వెళ్లి తిరిగి ఇంటికి వచ్చే క్రమంలో ఇందిరానగర్ వద్ద రోడ్డు దాటుతుండగా నుస్తులాపూర్ వైపు నుంచి కరీంనగర్ వైపునకు వస్తున్న మరో ద్విచక్రవాహనం ఢీకొని వాహనాలపై ఉన్న ముగ్గురు ఎగిరి పడ్డారు. ఇందులో అలువాల శంకర్‌కు కాలు విరగగా మరో ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. అదే స్థలంలో మరో గంట వ్యవధిలోపల మరో రోడ్డు ప్రమాదం జరిగింది. ఇందిరానగర్ గ్రామానికి చెందిన ఆర్టీసీ డ్రైవర్ ఎలుక బాలయ్య తన ద్విచక్ర వాహనంపై ఇందిరానగర్ వద్ద రాజీవ్ రహదారి దాటుతుండగా హైదారాబాద్ వైపు నుంచి అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చిన కారు ద్విచక్రవాహనాన్ని ఢీకొని తప్పించుకొని వెళ్లిపోయింది. ఈ ప్రమాదంలో ఎలుక బాలయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. మూడవ రోడ్డు ప్రమాదం రాత్రి 9గంటల సమయంలో చోటుచేసుకుంది. బీహార్‌కి చెందిన బోధ్ అనే వ్యక్తి ఇందిరానగర్ వద్ద రోడ్డు దాటుతుండగా ఓ కారు అతివేగంగా ఢీకొనడంతో బోధ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. 10 రోజులుగా ఇందిరానగర్ గ్రామ స్టేజీ రాజీవ్ రహదారిపై 8 రోడ్డు ప్రమాదాలు సంబవించగా 9మంది గాయపడ్డారు.




క్వారీ తవ్వకాలను నిలిపివేయాలి


క్వారీ వద్ద నిరసన తెలుపుతున్న గొర్రెల కాపర్లు

గన్నేరువరం, సెప్టెంబర్ 18: మండలంలోని హన్మాజిపల్లి గ్రామశివారులో ఉన్న బోడగుట్టపై ప్రారంభించిన గ్రానైట్ క్వారీ పనులను వెంటనే నిలిపివేయాలని గొర్లు మేకల పెంపకందారుల జిల్లా కార్యదర్శి కాల్వ సురేష్ యాదవ్ డిమాండ్ చేశారు. బుధవారం గ్రామంలోని గొర్లకాపరులతో కలిసి క్వారీ నిర్వహిస్తున్న బోడగుట్టను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్వారీ నిర్వహణతో జీవాల మేతకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, గ్రామంలో గొర్ల పెంపకం వృత్తి మీద ఆధారపడి ఉన్న 40 కుటుంబాలు గుట్టకు జీవాలను మేపుతూ జీవనం సాగిస్తున్నారని అన్నారు. బ్లాస్టింగ్‌ల శబ్దానికి గుట్టను ఆవాసంగా చేసుకొని నివసిస్తున్న వన్యప్రాణులు గ్రామంలోకి వస్తున్నాయని అన్నారు. బ్లాస్టింగ్‌లతో సమీపంలోని గ్రామాలలో ఇండ్లు బీటలు వారే ప్రమాదం ఉందన్నారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ స్పందించి క్వారీ పనులను నిలిపివేసేందుకు అధికారులను ఆదేశించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీఎంపీఎస్ మండల నాయకులు తమ్మనవేణి శ్రీనివాస్, దాడి మహేందర్, కేశవేణి శ్రావణ్, రాజయ్య, రవి, పురుషోత్తం, పర్శరాములు, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

















న్యూస్ బాక్స్

సహకార సంఘంలో అవకతవకలపై విచారణ



విచారణ జరుపుతున్న అధికారులు

వీణవంక, సెప్టెంబర్ 18: మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో అవకతవకలు జరిగాయని విశ్రాంత ఉద్యోగి ముదిగంటి రఘునాథరెడ్డి ఫిర్యాదు మేరకు బుధవారం జిల్లా సహాయ రిజిస్ట్రార్ కరణ్‌కుమార్ విచారణ చేపట్టారు. సహకార సంఘంలో 2016 నుంచి 2020 వరకు కొనుగోలు కేంద్రాలలోకి వచ్చిన గోనె సంచుల్లో అవకతవకలు జరుగడంతో సంఘానికి వచ్చే రూ.37 లక్షలు తీసుకున్నారని, సంఘానికి నష్టం వాటిల్లిందని కలెక్టర్‌కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. కలెక్టర్ ఆదేశాలతో జిల్లా సహాయ రిజిస్ట్రార్ కరణ్‌కుమార్ సహకార సంఘంలో విచారణ చేపట్టారు. ఫిర్యాదుదారులతో పాటు సంఘం సిబ్బందిని విచారించారు. విచారణ అధికారి మాట్లాడుతూ సంచుల్లో అవకతవకలు జరిగాయనే ఫిర్యాదుతో విచారణ జరుపుతున్నామని విచారణ పూర్తి చేసి జిల్లా అధికారులకు నివేదిక అందిస్తామని తెలిపారు.

3 నుంచి ఓపెన్ టెన్త్, ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు

కరీంనగర్ టౌన్, సెప్టెంబరు 18 : తెలంగాణ ఓపెన్ ఎస్సెస్సీ, ఇంటర్మీడియేట్ సప్లిమెంటరీ పరీక్షలు అక్టోబరు 3 నుంచి 9వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి జనార్దన్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. థియరీ పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి 5.30 గంటల వరకు ప్రాక్టికల్ పరీక్షలు 16 నుంచి 23వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యార్థులు సంబంధిత అధ్యయన కేంద్రానికి వెళ్లి హాల్‌టికెట్స్ తీసుకోవాలన్నారు.

గురుకుల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

కరీంనగర్‌టౌన్, సెప్టెంబరు 18: గురుకుల ఉపాధ్యా యుల సమస్యలు పరిష్కరించాలని యూటీఎఫ్ టిగ్రిస్ రాష్ట్ర కార్యదర్శి భూపేందర్‌కౌర్ అన్నారు. ఉమ్మడి జిల్లాలోని అన్ని గురుకుల యాజమాన్యాల ఉపాధ్యాయులు భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో పనిచేస్తున్న ప్రిన్సి పాల్స్ జెఎల్స్ డిగ్రీ లెక్చరర్లకు గెజిటెడ్ హోదా కల్పించాలన్నారు. ప్రభుత్వం స్పందించి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని ఈనెల 28న హైదరాబా ద్‌లో జరిగే మహాధర్నా కార్యక్రమానికి ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు.

కాకతీయ కాలువకు నీటి విడుదల పెంపు



కాకతీయ కాలువ ద్వారా దిగువకు భారీగా ప్రవహిస్తున్న నీరు

తిమ్మాపూర్, సెప్టెంబరు18 : కరీంనగర్ పరిధిలోని దిగువ మానేరు జలాశయం నుంచి కాకతీయ కాలువ ద్వారా దిగువకు నీటి విడుదలను బుధవారం ఇరిగేషన్ అధికారులు పెంచారు. కాకతీయ కాలువ నుంచి దిగువకు 500క్యూసెక్కుల నీరు విడుదల చేసిన అధికారులు సోమవారం 3వేల క్యూసెక్కులకు పెంచారు. తిరిగి బుధవారం ఉదయం 8గంటల సమయంలో మరో వెయ్యి క్యూసెక్కులు పెంచి ప్రస్తుతం 4వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఎల్‌ఎండి పూర్తి స్థాయి నీటి మట్టం 24.034 టీఎంసీలు కాగా ప్రస్తుతం ఎల్‌ఎండిలో 23.689 టీఎంసిల నీరు నిల్వ ఉంది.

డీజే నిర్వాహకులపై కేసు నమోదు

మంథని, సెప్టెంబర్ 18: నిబంధనలు ఉల్లంఘించి వినాయక నిమజ్జనంలో డీజేలు ఏర్పాటు చేసిన కాకర్ల పల్లికి చెందిన అర్విండ్, కైరత్‌తోపాటు మరో వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రమేష్ బుధవారం తెలిపారు. మంగళవారం నిమజ్జనం సందర్భంగా వారు నిబంధనలు ఉల్లంఘించినందుకు వారిపై కేసు నమోదు చేశామన్నారు.

శిశుమందిరాలతో సంస్కృతి పరిరక్షణ

● నేనూ శిశుమందిర్ విద్యార్థినే ● కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న బండి సంజయ్‌కుమార్

జమ్మికుంట, సెప్టెంబర్ 18 : శిశుమందిరాలు భారతీయ సనాతన సంస్కృతి, సంప్రదాయాలను పెంపొందిస్తూ విద్యను అందిస్తున్నాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ అన్నారు. బుధవారం జమ్మికుంట పట్టణంలోని శ్రీవిద్యారణ్య ఆవాస విద్యాలయంలో రూ. 1.30 కోట్ల వ్యయంతో నిర్మించిన బాలికల వసతిగృహం భవణాన్ని బండి సంజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనతో పాటు తమ అన్నయ్యలు, అక్కయ్య కూడా శిశుమందిర్‌లోనే చదువుకున్నారని అన్నారు. జమ్మికుంట శిశుమందిర్ పూర్తిస్థాయిలో రెసిడెన్షియల్ పాఠశాలగా మారడం సంతోషంగా ఉందని అన్నారు. శిశు మందిర్‌లకు నిధులెందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. కార్పొరేట్ యుగంలో విదేశీ విచ్చలవిడి సంస్కృతి కొనసాగు తున్న ఈ రోజుల్లో శిశుమందిరాలు ఎదుగుతూ నిలబడుతుండటం గొప్ప విషయం అన్నారు. కోరుట్ల, జగిత్యాల, సిరిసిల్ల, ఉమ్మడి జిల్లాతో పాటు ఇతర జిల్లాల నుంచి ఇక్కడకు వచ్చి చదువుకుంటున్నారన్నారు. శిశు మందిరాల్లో చదువుకున్న వారు ఏ రంగంలో ఉన్నా జాతీయవాద భావజాలంతో పని చేస్తున్నారన్నారు. మధ్యాహ్న భోజనం బాధ్యత కూడా ప్రధానోపాధ్యాయులపైనే పెడుతున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు పూర్తిగా నిర్వీర్యమయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. శిశుమందిరాలకు ప్రభుత్వం నుంచి సహకారం లేదన్నారు. చీపురుపుల్లతో కూడా ఏకే-47లు తయారు చేసేంతటి శిక్షణ ఇస్తూ ఉగ్రవాదాన్ని పెంచిపోషి స్తున్న మదర్సాలకు ప్రభుత్వాలు నిధులు ఎందుకు ఇస్తున్నాయన్నారు.

● తుమ్మేటి కుటుంబ సభ్యులకు పరామర్శ

ఇటీవల మృతిచెందిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి కుటుంబ సభ్యులను కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ పరామర్శించారు. తుమ్మేటి చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. కార్యక్రమంలో శ్రీసరస్వతి విద్యాపీఠం దక్షిణ మధ్య క్షేత్ర కార్యదర్శి లింగం సుధాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్‌రావు, తహసీల్దార్ రమేష్, తేలే రాజమౌళి, డాక్టర్ చిట్టిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ పచ్చిక శ్రీకాంత్ రెడ్డి, డాక్టర్ వేముల రఘుపతిరెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, ఆకుల రాజేందర్, శీలం శ్రీనివాస్, ఆకుల రాజయ్య, జీడి మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

పన్నుల వసూళ్లలో రాష్ట్రంలో ఐదవ ర్యాంక్

● జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ ఎండి ఆయాజ్



పాత మున్సిపల్ కార్యాలయంలో చెత్త సేకరణపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

జమ్మికుంట, సెప్టెంబర్ 18: తెలంగాణ రాష్ట్రంలో ఇంటి పన్నుల వసూళ్లలో జమ్మికుంట మున్సిపాలిటీ ఐదవ ర్యాంక్ సాధించిందని మున్సిపల్ కమిషనర్ ఎండి ఆయాజ్ అన్నారు. బుధవారం పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయంలో మహిళ సంఘం సభ్యులకు తడి, పొడి చెత్తపై కమిషనర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో చెత్త సేకరణలో కూడా మంచి ర్యాంక్ సాధించే దిశగా ముందుకు వెళ్తామన్నారు. మున్సిపల్ పరిధిలో మొత్తం 17వాహనాలు చెత్త సేకరించేందుకు తిరుగుతున్నాయన్నారు. చెత్త బండ్లు ఇంటి ముందుకు వచ్చినప్పుడు తడి, పొడి చెత్తను వేరు చేసి ఇవ్వాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ రావికంటి రాజు, హెల్త్ అసిస్టెంట్ మహేష్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శ్రీకాంత్, సీఎల్‌ఆర్పీలు, ఆర్పీలు, సంఘం సభ్యులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

ఇసుక డంపులు సీజ్



గోదావరి నదిలోనికి ట్రాక్టర్లు దిగకుండ కందకాన్ని తోడుతున్న జేసీబీ

బీర్‌పూర్, సెప్టెంబరు 18 : అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక డంపులను మంగళవారం రెవెన్యూ అధికారులు సీజ్‌చేసి మైనింగ్ అధికారులకు అప్పగించారు. తహసీల్దార్ ముంతాజుద్దీన్ ఆధ్వర్యంలో గోదావరి నది పరివాహక ప్రాంతాలను తనిఖీ చేశారు. ఈ క్రమంలో చిన్న కొల్వాయి గ్రామం సమీపంలోని గోదావరి ఒడ్డున అక్రమంగా నిల్వ చేసిన ఇసుక డంపులు ఉండడంతో మైనింగ్ అధికారులకు సమాచారం అందించి ఇసుక డంపులను సీజ్ చేశారు. అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక సుమారు 75 ట్రాక్టర్ ట్రిప్పుల వరకు ఉన్నట్లు అంచనా వేశారు. ఇసుక డంపులను స్వాధీనం చేసుకున్నారు. గోదావరి నదిలోనికి ట్రాక్టర్లు వెళ్లకుండా రొడ్డుకు అడ్డంగా కందకాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బుధవారం మైనింగ్ ఏడీ జైసింగ్ మాట్లాడుతూ అనుమతులు లేకుండా ట్రాక్టర్ యజమానులు గోదావరి నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తే మొదటిసారిగా 25,000 వేల రూపాయలు, రెండోసారి 50,000వేల రూపాయలు జరిమానా విధిస్తామన్నారు. మూడోసారి పట్టుబడితే ట్రాక్టర్‌ను సీజ్ చేస్తామని హెచ్చరించారు. కొంతమంది ట్రాక్టర్ యజమానులు వ్యవసాయ అనుమతులతో ఉన్న ట్రాక్టర్లను అక్రమంగా ఇసుక తరలించడానికి ఉపయోగిస్తున్నారని ఇది సరైనా పద్ధతి కాదని తెలిపారు. కార్యక్రమంలో మైనింగ్ అధికారులు, జూనియర్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి శిబిరంలో ఎన్‌సీసీ కెడెట్ల ప్రతిభ



ఎన్‌సిసి శిబిరంలో ప్రతిభ చాటిన ఎన్‌సిసి కెడెట్లు

కరీంనగర్ స్పోర్ట్స్, సెప్టెంబరు 18: నైన్ తెలంగాణ బెటాలియన్ ఎన్‌సీసీ కెడెట్లు జాతీయ స్థాయిలో న్యూఢిల్లీలో జరిగిన తలసైనిక్ శిక్షణ శిబిరంలో పాల్గొని విశేష ప్రతిభ చాటారు. కరీంనగర్ నుంచి జి.అభిషేక్, కె.హన్సికలు బంగారు పతకాలను సాధించారని కమాండింగ్ అధికారి కల్నల్ డెనియల్ లాట్‌జం తెలిపారు. జాతీయ స్థాయిలో వివిధ రాష్ట్రాల నుంచి పాల్గొన్న ఎన్‌సిసి కెడెట్ల నుంచి నైన్ టి బెటాలియన్ కెడెట్లు విశేష ప్రతిభ చాటి మ్యాప్ రీడింగ్‌లో జి అభిషేక్ (ఎస్‌ఆర్‌ఆర్ కళాశాల) ఫైరింగ్ విభాగంలో కె హన్సిక (సెయింట్ జార్జ్ పాఠశాల) కెడెట్లు బంగారు పతకాలను కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం వారిని ఎన్‌సిసి బెటాలియన్‌లో ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఆర్‌ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై సత్యనారాయణ, చంద్రశేఖర్ ఎన్‌సిసి అధికారి కెప్టెన్ రేండ్ల సంజీవ్ సుబేదార్ మేజర్ సూర్యప్రసాద్, బి రజిత, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు విద్యార్థుల ఎంపిక



విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల ఉపాధ్యాయులు

కోరుట్ల, సెప్టెంబరు 18 : మెట్‌పల్లి పట్టణంలో నిర్వహించిన అథ్లెటిక్ పోటీల్లో కోరుట్ల పట్టణంలోని టీజీఎంఆర్ఎస్ కోరుట్ల బాలుర పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయినట్లు పాఠశాల ప్రిన్సిపల్ శంకర్ బుధవారం తెలిపారు. పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విష్ణువర్ధన్, ఎండీ అయాన్ 60 మీటర్ల రన్నింగ్, లాంగ్ జంప్, షాట్‌పుట్‌లో మొదటి స్థానం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపియినట్లు ప్రిన్సిపల్ తెలిపారు. క్రీడలలో రాణించిన విద్యార్థులతో పాటు పీఈటీలు సంజయ్, రాజేష్‌ను పాఠశాల సిబ్బంది అభినందించారు.

● గురుకుల విద్యార్థులు..

పట్టణంలోని కల్లూర్ రోడ్డులోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థులు అథ్లెటిక్స్ పోటీలలో రాణించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ బండి బాబు బుధవారం తెలిపారు. పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న మధు 200 మీటర్లు, రిశ్వంత్ 1000 మీటర్ల పరుగు పందెంలో రాణించి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికై విద్యార్థులతో పాటు పీడీ, పీఈటీలు అజయ్, జగన్‌లను ప్రిన్సిపల్ బండి బాబు, వైస్ ప్రిన్సిపల్ సుధాకర్ అభినందించారు.

వినాయక నిమజ్జనంలో అపశ్రుతి

ట్రాక్టర్ కిందపడి యువకుడి దుర్మరణం



రాకేశ్‌రెడ్డి(ఫైల్)

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబరు 18: రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం దుమాలలో వినాయక నిమజ్జనోత్సవంలో బుధవారం రాత్రి అపశ్రుతి చోటుచేసుకుంది. ప్రమాదవశాత్తు ట్రాక్టర్ కిందపడి న్యాలకొండ రాకేష్‌రెడ్డి(18) అనే యువకుడు దుర్మరణం చెందాడు. పోలీసులు, స్థానికుల కథనం మేరకు.. దుమాలకు చెందిన రాకేష్ రెడ్డి ఇంటర్ వరకు పూర్తి చేసి ఇంటి వద్దనే ఉంటున్నాడు. తోటి స్నేహితులతో కలిసి వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. బుధవారం రాత్రి నిమజ్జనానికి ఏర్పాట్లు చేశారు. ట్రాక్టర్‌ను ఆన్ చేసి వాహనంలో డీజిల్ పోసేందుకు మూత తీస్తున్న క్రమంలో గేర్ పడి ఒక్కసారిగా వాహనం ముందుకు వెళ్లింది. దీంతో ట్రాక్టర్ కింద పడిన రాకేష్‌రెడ్డి తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. చికిత్స అందించే లోపు రాకేశ్‌రెడ్డి చనిపోయాడు. యువకుడి తండ్రి రఘుపతి ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశానికి వలస వెళ్లాడు. ఒక్కాగానొక్క కొడుకు మృతి చెందడంతో తల్లి మాధవి, కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

తాళం వేసి ఉన్న ఇంటిలో చోరీ

కరీంనగర్ క్రైం, సెప్టెంబరు 18 : కరీంనగర్ రాంచంద్రాపూర్ కాలనీకి చెందిన మంచె ప్రకాశ్ ఈనెల 14న కుటుంబంతో ఊరికి వెళ్లగా దొంగలు ఇంటి తాళం పగులగొట్టి 3 తులాల బంగారం, ఇతర వెండి వస్తువులు ఎత్తుకుపోయారు. ప్రకాశ్ బుధవారం మధ్యాహ్నం తిరిగి ఇంటికి రాగా తాళం పగులగొట్టి ఉండడంతో లోపలికి వెళ్లి చూడగా బీరువాలోని ఆభరణాలు కనపడలేదు. బాధితుడు కరీంనగర్ ఒక టో టాణా పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

క్రైం కార్నర్

మహిళకు ఏడాది జైలు శిక్ష

సిరిసిల్లక్రైం, సెప్టెంబరు 18 : కరీంనగర్‌కు చెందిన కిన్నెర మల్లవ్వ అనే మహిళకు ఏడాది జైలు శిక్ష విధి స్తూ బుధవారం సిరిసిల్ల సీనియర్ సివిల్ జడ్జి రాధిక జైస్వాల్ తీర్పు వెల్లడించారని సిరిసిల్ల డీఎస్పీ చంద్ర శేఖర్‌రెడ్డి తెలిపారు. ఇల్లంతకుంట మండలంలోని జంగారెడ్డిపల్లెకు చెందిన వొల్లాల మల్లయ్య వద్ద కిన్నెర మల్లవ్వ 2017లో రూ.4.30 లక్షలు అప్పు తీసు కుంది. తిరిగి అతడి కూతురు వివాహానికి ఇస్తానని చెప్పింది. 2018లో మల్లయ్య తన కూతురి వివాహం కోసం మల్లవ్వను డబ్బులు అడిగాడు. ఇవ్వక పోవ డమే కాకుండా బెదిరింపులకు పాల్పడింది. తన కూతురు వివాహం ఆగిపోతుందని మనోవేదనకు గురైన మల్లయ్య 19 ఆగస్టు 2018న పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటనపై ఇల్లంతకుంట పోలీస్‌స్టేషన్‌లో కేసున మోదు చేశారు. ఆత్మ హత్యకు కారణమైన మల్లవ్వను రిమాండ్‌కు తరలించి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. సీఎంఎస్ హెడ్‌కానిస్టేబుల్ శంకర్ పదిమంది సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టగా పీపీ వేముల లక్ష్మిప్రసాద్ వాదించారు. పూర్వపరాలను పరిశీలించిన న్యాయమూర్తి నేరం రుజువు కావడంతో మల్లవ్వకు ఏడాది జైలు శిక్ష విధించారని డీఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా పీపీ లక్ష్మిప్రసాద్, కోర్టు కానిస్టేబుల్ నవీన్, హెడ్ కానిస్టేబుల్ శంకర్‌ను ఎస్పీ అభినందించారు.

వివాహిత అదృశ్యం

జగిత్యాల క్రైం, సెప్టెంబరు 18 : జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇస్లాంపుర ప్రాంతానికి చెందిన తరున్ను మ్ అనే వివాహిత అదృశ్యం అయినట్లు పట్టణ పోలీసులు బుధవారం కేసు నమోదు చేశారు. తరు న్నుమ్ రెండు రోజుల క్రితం ఇంటి బయటకి వెళ్లి తరిగిరాకపోవడంతో భర్త మునావర్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు పోలీసులు వివరించారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

సిరిసిల్ల క్రైం, సెప్టెంబరు 18 : సిరిసిల్ల పట్టణంలోని గాంధీనగర్‌లో మురికి కాలువ వద్ద 50 సంవత్సరాలకు పైబడిన గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం బుధవారం లభ్యమైందని టౌన్ సీఐ కృష్ణ తెలిపారు. మెరున్‌కలర్ షర్టు, బూడిద రంగు ప్యాంటు ధరించి ఉన్నట్లు పేర్కొన్నారు. చనిపోయిన వ్యక్తి వెంట బ్యాగు ఉందని తెలిపారు. వివరాలు తెలిసిన వారు మృతదేహాన్ని మార్చురీలో భద్రపరిచామని పేర్కొన్నారు.

కువైట్‌లో జగిత్యాల వాసి మృతి



సాయికృష్ణ గౌడ్ (ఫైల్)

జగిత్యాల క్రైం, సెప్టెం బరు 18 : జగిత్యాల జిల్లా కేంద్రంలోని కటికవాడకు చెందిన కొత్తకొండ సాయికృష్ణగౌడ్(37) కువైట్‌లో గుండె పోటుతో మృతిచెందాడు. సాయి కృష్ణగౌడ్ ఉపాధి కోసం 10 సంవత్సరాలుగా కువైట్‌లో ఉపాధి పొందుతున్నాడు. రెండు రోజులక్రితం విధులు ముగించుకుని తన రూంకు వచ్చిన సాయికృష్ణ గౌడ్ గుండెపోటుతో మృతిచెందడంతో కుటుంబంలో విషాదచాయలు అలుముకున్నాయి. బుధవారం జగిత్యాలకు సాయి కృష్ణగౌడ్ మృతదేహం చేరుకోగా బంధువులు రోదనలు మిన్నంటాయి. మృతుడికి భార్యతో పాటు కుమారుడు, కుమార్తె ఉన్నారు.

చోరీ కేసులో నిందితుల అరెస్టు

కరీంనగర్ క్రైం, సెప్టెంబరు 18: కరీంనగర్ రూరల్ మండలంలో మద్యం, ఆటో, నగదు చోరీ, వాచ్‌మన్‌పై దాడి కేసులో ముగ్గురు నిందితులను కరీంనగర్ రూరల్ సీఐ ఎ ప్రదీప్‌కుమార్ బుధవారం అరెస్టు చేశారు. మరో నిందితుడు పరారీలో ఉన్నట్లు తెలిపారు. దొంగతనాల కేసుల్లో పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ ఇందిరానగర్‌కు చెందిన కట్ట హస్సర్ అలియాస్ గడాఫ్(19), నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం జమలంకు చెందిన ఇంజపల్లి జగదీశ్వర్(19)లను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచగా మేజిస్ట్రేట్ ఆదేశాలతో రిమాండ్‌కు జైలుకు తరలించారు. కరీంన గర్ చెందిన మైనర్ బాలుడును కూడా అదుపులోకి తీసుకోగా మరో నిందితుడు దేవదాస్ పరారీలో ఉన్నాడని సీఐ తెలిపారు. సీఐ వివరాల ప్రకారం ఈ నెల 10న అర్థ రాత్రి ఒంటి గంటకు కరీంనగర్‌రూరల్ మండలంలోని ముగ్ధుంపూర్ వినాయక వైన్స్ వద్ద వాచ్‌మన్ బడుగు అంజయ్యపై దాడి చేశారు. షాపు షట్టర్‌ను పగలగొట్టి అందులో నుంచి 39 వేల రూపాయల విలువగల మద్యాన్ని, క్యాష్ కౌంటర్ నుంచి 28 వేల రూపాయల నగదుతో పాటు వాచ్‌మన్ మొబైల్ ఫోన్లను దొంగిలించారు. మరో సంఘటనలో అదే రోజున దుర్శేడ్ గ్రామానికి చెందిన బలుసుల సంపత్ తన ఆటోను రాత్రి 9 గంటల సమయంలో ఇంటి ముందు పార్కింగ్ చేసి మరుసటి రోజు ఉదయాన్నే చూడగా తన ఆటోను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారని బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రూరల్ పోలీసు ఠాణాలో కేసు నమోదైంది. ఈ రెండు కేసుల్లో నిందితుల కోసం గాలిస్తున్న పోలీసులు కరీంనగర్‌లోని బొమ్మకల్ బైపాస్ వద్ద మంగళ వారం నిర్వహించిన వాహన తనిఖీల్లో కరీంనగర్ నుంచి అనుమానాస్పదంగా ఇద్దరు వ్యక్తులు ఒక ఆటోలో వస్తూ పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నం చేయగా అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిని తనిఖీ చేయగా వారివద్ద 55 గ్రాముల గంజాయి పట్టుబడింది. పోలీసుఠాణాకు తరలించిన అనంతరం అనుమానితులను విచారించగా మరో ఇద్దరితో కలిసి మొత్తం నలుగురు దుర్శేడ్‌లో ఆటో దొంగతనం, ముగ్ధుంపూర్ వైన్‌షాపులో చోరీ, వాచ్‌మెన్‌పై దాడి, సెల్ ఫోన్ ఎత్తుకెళ్లినట్లు వెల్లడించారు. ఇందులో ముగ్గురుపై నిజామాబాద్ పోలీసు ఠాణాలో దొంగతనం కేసు కూడా నమోదైందని సీఐ తెలిపారు.

చికిత్స పొందుతూ ఒకరి మృతి

గంభీరావుపేట సెప్టెంబరు 18: రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన బరిగెల కిషన్ (40) బుధవారం మృతి చెందాడు. మండల కేంద్రానికి చెందిన కిషన్ 45రోజుల క్రితం బైక్‌పై మాచారెడ్డి వెళ్లి తిరిగి వస్తున్నాడు. మాచారెడ్డి, నర్మాల క్యాంపు మార్గ మధ్యలో వాహనం అదుపుతప్పి రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. తీవ్రంగా గాయపడిన కిషన్‌ను ముందుగా సిరిసిల్ల అక్కడి నుంచి మెరుగైన వైద్యంకోసం హైదరాబాద్‌కు తరలించారు. అనంతరం హైదరాబాద్ నుంచి నిజామాబాద్‌లో ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా బుధవారం మృతి చెందాడు. మృతుడికి భార్య కుమారుడు ఉన్నారు.

ఆర్టీసీ బస్సులో గుండెపోటుతో ప్రయాణికుడి మృతి

వెల్గటూర్, సెప్టెంబరు 18: ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తూ ఓ వ్యక్తి గుండె పోటుతో బుధవారం మృతి చెందాడు. గొల్లపల్లి మండలం తిరుమలాపూర్ గ్రామానికి చెందిన పబ్బ రవీందర్(51)అనే వ్యక్తి బుధవారం పౌర్ణమి కావడంతో దండేపల్లి మండలం గూడెంగుట్ట సత్యనారాయణ స్వామి దర్శనం చేసుకోవడానికి వెళ్లాడు. తిరుగు ప్రయాణంలో బస్సు ఎక్కిన వ్యక్తి వెల్గటూర్ సమీపంలో హఠాత్తుగా గుండె పోటుకు గురై కుప్పకూలిపోయాడు. వెంటనే బస్సులో ఉన్న వారు ప్రథమ చికిత్సతో పాటు సీపీఆర్ చేసినా లాభం లేకపోయింది. ప్రయాణికు లు 108కు సమాచారం ఇచ్చారు. అక్కడకు చేరుకున్న 108 సిబ్బంది రవీందర్‌ను పరీక్షించి మృతి చెందినట్లు నిర్ధారించారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి మృతదేహాన్ని కుటుంబీకులకు అప్పగించారు.

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో పాము కలకలం



పామును పట్టుకున్న ఖాసీం

జగిత్యాల అర్బన్, సెప్టెంబరు 18: జగిత్యాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో బుధవారం నాగుపాము కలకలం సృష్టించింది. రిజిస్ట్రార్ కార్యాలయం ఆవరణలోకి పాము రావడంతో రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన వారు గందరగోళానికి గురయ్యారు. అయితే కార్యాల య సిబ్బంది మల్యాల మండల కేంద్రానికి చెందిన ఖాసీం అనే పాములు పట్టే వ్యక్తికి సమాచారం ఇవ్వడంతో అతను వచ్చి పామును పట్టుకుని అటవీ ప్రాంతంలో వదిలిపెట్టినట్లు కార్యాలయ సిబ్బంది తెలిపారు.

సిమ్స్ ఎదుట స్వచ్ఛంద సంఘాల ధర్నా

● మహిళా ఉద్యోగులపై లైంగిక వేధింపులకు నిరసన



నిరసన తెలుపుతున్న ఐక్య సంఘాల నాయకులు

కృష్ణనగర్, సెప్టెం బరు 18: సింగరేణి ఇన్ స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్‌లో పనిస్తున్న మహిళా ఉద్యోగులపై వేధింపులను నిరసిస్తూ స్వచ్ఛంద సంఘాల ఆధ్వర్యంలో బుధవారం మెడికల్ కళాశాల ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ఐత శివకుమార్, నాయకుడు మద్దెల దినేష్ మాట్లాడు తూ కళాశాలలో రోజురోజుకు మహిళా ఉద్యోగులపై వేధింపులు పెరుగుతున్నాయని, రెండు నెలలక్రితం ఇదే కళాశాలలో ఓ సూపర్ వైజర్ పారిశుధ్య విభాగానికి చెందిన ఓ మహిళ ఉద్యోగిపై లైంగిక దాడికి పాల్పడ్డారని, అతనిపై ఇప్పటికీ పోలీస్ చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. రెండు రోజులక్రితం సెక్యూరిటీ సూపర్‌వైజర్ సెక్యూరిటీ విభాగానికి చెందిన ఓ మహిళను వేధించినా ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదని, సూపర్‌వైజర్లు, ప్రిన్సిపాల్ కుమ్మక్కు అయ్యారని ఆరోపించారు. రెండు సంఘటనలు జరిగినా ఇప్పటి వరకు చర్యలు తీసుకోలేదన్నారు. సెక్యూరిటీ సూపర్‌వైజర్ మహిళ ఉద్యోగాలను నిర్లక్ష్యంగా తొలగించారని, వారిని ఇప్పటికీ కూడా పనిలోకి తీసుకోలేదన్నారు. స్థానికులకు ఏజెన్సీ ఇవ్వకుండా హైదరాబాద్‌లో ఉండే వారికి ఏజెన్సీలు అప్పజెప్పారని ఏజెన్సీ నిర్వాహకుడు డబ్బులు వసూలు చేస్తున్నాడని ఆరోపించారు. మెడికల్ కళాశాలలో పోలీస్ చెక్‌పోస్టు ఏర్పాటు చేయాలని, ప్రిన్సిపాల్ కళాశాలలో జరిగే సంఘటనలపై మౌనంగా ఉండడం పలు అనుమానాలకు దారి తీస్తుందన్నారు. ఈ నిరసనలో స్వచ్ఛంద సంఘాల నాయకురాలు గోలివాడ చంద్రకళ, మహిళలు పాల్గొన్నారు.

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు కృషి చేయాలి

బీర్‌పూర్, సెప్టెంబరు 18: విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌ను తీర్చిదిద్దడానికి అధ్యాపకులు నిరంతరంగా కృషి చేస్తూ వారి ఉన్నతికి తోడ్పడాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కోటగిరి వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం బీర్‌పూర్ మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాలలోని రికార్డులను పరిశీలించి పలు సూచనలు చూశారు. అనంతరం విద్యార్థులు, అధ్యాపకులతో మాట్లాడుతూ అధ్యాపకులు విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని నిరంతరం కృషి చేయాలని సూచనలు చేశారు. మొదటిసారిగా కళాశాలకు వచ్చి నోడల్ అధికారి వెంకటేశ్వర్లుకు కళాశాల సిబ్బంది సన్మానించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సారంగాపూర్: మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఇంటర్మీడియట్ జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు బుధవారం ఆకస్మిక తనిఖీ చేపట్టారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వై రమేష్‌బాబు, అధ్యాపకులు పాల్గొన్నారు.

19 ఫీచర్లతో టీజీఎన్‌పీడీసీఎల్ యాప్ సేవలు

జగిత్యాల అగ్రికల్చర్, సెప్టెంబరు 18: వినియోగదారులకు మరింత చేరువయ్యేందుకు సాంకేతికపరంగా మరిన్ని అంశాలు జోడించి వినియోగదారుల సౌకర్యార్థం 19రకాల ఫీచర్లతో టీజీఎన్‌పీడీసీఎల్ యాప్ సేవలు అందుబాటులోకి వచ్చాయని జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ సాలియా నాయక్ తెలిపారు. రిపోర్ట్ అన్ ఇన్సిడెంట్, కన్స్యూమర్ గ్రీవెన్సెస్, కంప్లైంట్ స్టేటస్, రీ ఓపెన్ కంప్లైంట్, సెల్ఫ్ రీడింగ్, పే బిల్స్, బిల్ హిస్టరీ, ఆన్‌లైన్ పేమెంట్ హిస్టరీ తదితర సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు. 24గంటలు పనిచేసే టోల్ ఫ్రీ నంబర్లు ఉంటాయని తెలిపారు. 18004250028, 1912 టోల్ ఫ్రీ నంబర్లు సంప్రదించాలని కోరారు. వినియోగదారులు తమ మొబైల్ ఫోన్‌లో టీజీఎన్‌పీడీసీఎల్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని సేవలు పొంది సంస్థకు సహకరించి, సంస్థ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు.

కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ



చెక్కులందజేస్తున్న ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్

మెట్‌పల్లి రూరల్, సెప్టెంబరు 18: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు 21,02,310 విలువగల కల్యాణ లక్ష్మి చెక్కులను స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఇంటింటికి వెళ్లి బుధవారం అందజేశారు. గ్రామాల్లో పలువురు ఆరోగ్య సమస్యలు తెలుసుకుంటూ తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజక వర్గ అభివృద్ధి కోసం ప్రభుత్వంతో నిరంతరం పోరాటం చేస్తూనే ఉంటానన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి, మాజీ సర్పంచ్ పీసు తిరుపతిరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నల్ల తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

కలెక్టర్, ఎస్పీకి మహిళా మోర్చా నేతల ఫిర్యాదు

జగిత్యాల, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో ఈనెల 17వ తేదీన జరిగిన వినాయక నిమజ్జనోత్సవాల్లో బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ బోగ శ్రావణిని దూషించిన వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సత్యప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్‌కు బుధవారం ఫిర్యాదు చేసినట్లు బీజేపీ మహిళా మోర్చ నాయకులు, బీజేపీ నాయకులు తెలిపారు. నిమజ్జనోత్సవాన్ని తిలకించేందుకు స్థానిక టవర్ సర్కిల్ వద్దకు వచ్చిన బోగ శ్రావణిని దూషించడం అప్రజాస్వామికమన్నారు. నాయకులు తిరుపతి, రాజు, దశరత్, మమత, భానుప్రియ, లక్ష్మి పాల్గొన్నారు.

సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో నిలిచిన రిజిస్ట్రేషన్లు

- అధికారులతో సమావేశానికి సబ్‌రిజిస్ట్రార్
- సెలవులో జూనియర్ అసిస్టెంట్

మల్యాల, సెప్టెంబరు 18: మల్యాలలో అధికారులు అందుబాటులో లేక భూముల క్రయవిక్రయాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్లు బుధవారం నిలిచిపోయాయి. ఇక్కడి సబ్‌రిజిస్ట్రార్ అధికారుల సమావేశానికి వెళ్లడంతో రిజిస్ట్రేషన్లు నిలిచినట్లు తెలుస్తుండగా సబ్‌రి జిస్ట్రార్ సమావేశాలకు వెళ్లినప్పుడు, సెలవులో ఉన్నప్పుడు కార్యాల యంలోనే మరొకరికి ఇన్‌చార్జిగా అవకాశం ఇస్తుంటారు. అయితే ఆ అధికారి కూడా సెలవులో వెళ్లడంతో రిజిస్ట్రేషన్లు చేసే వారు లేకుండా పోవడంతో బుధవారం రిజిస్ట్రేషన్లు నిలిచాయి. ఉన్నతాధికారులు ప్రత్యామ్నాయంగా మరొకరిని ఏర్పాటు చేయాల్సి ఉండగా చేయలేదని భూముల క్రయవిక్రయాలకు వచ్చిన వారంతా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయమై సబ్‌రిజిస్ట్రార్ ఇమ్రాన్‌ఖాన్‌ను సెల్‌ఫోన్‌లో సంప్రదించగా కార్యాయలంలో ఒక జూనియర్ అసిస్టెంట్ సెలవులో ఉండగా మరొకరు కార్యాలయంలోనే ఉన్నారని అయితే డాక్యుమెంట్స్ రాక రిజిస్ట్రేషన్లు కాలేదు కావచ్చునని అన్నారు. రిజిస్ట్రేషన్లు నిలిచిన విషయం తెలుసుకుంటానని తెలిపారు.

బూరుగు కుంటను పరిశీలించిన అధికారులు

కోరుట్ల రూరల్, సెప్టెంబరు 18 : మండలంలోని నాగులపేట గ్రామ శివారులోని బూరుగు కంటను నీటి పారుదల శాఖ అధికారులు బుధవారం పరిశీలించారు. కుంటకు ఏర్పాటు చేసిన మత్తడిని నాలుగు రోజుల క్రితం ఎగువ ప్రాంతంలో ఉన్న ఓ కౌలురైతు తను సాగుచేస్తున్న పొలం నిండడంతో కుంట మత్తడిలోని రాళ్లను తొలగించి నీరును తొలగించాడు. దీంతో చెరువులో నీరు వృథాగా పోయింది. విషయం బయటకు రావడంతో తిరిగి రైతు రాళ్లను యథావిధిగా ఏర్పాటు చేశాడు. విషయం తెసుకున్న అధికారులు చెరువు ప్రాంతంతో పాటు మత్తడిని పరిశీలించిన నీటిపారుదలశాఖ అధికారులు తిరుమల్ కుమార్, వెంకటేష్ రైతును హెచ్చరించారు.

ఐఎంఏ నగర అధ్యక్షుడిగా డాక్టర్ హేమంత్



జగిత్యాల, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) జగిత్యాల నగర శాఖ అధ్యక్షుడిగా డాక్టర్ గూడూరి హేమంత్‌తో పాటు కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని ఎన్నికల అధికారిగా వ్యవహరించిన డాక్టర్ నాగరాజు ప్రకటించారు. ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్‌రెడ్డి, కోశాధి కారిగా డాక్టర్ కోటగిరి సుధీర్ కుమార్, మహిళా ప్రతినిధిగా డాక్టర్ వొడ్నాల రజిత ఎన్నికయ్యారని తెలిపారు. నూతన కార్యవర్గ ఏకగ్రీవ ఎన్నిక పట్ల ప్రస్తుత అధ్యక్షుడు డాక్టర్ తాటిపాముల సురేశ్ కుమార్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ అజయ్ కుమార్ అభినందనలు తెలిపారు.

ప్రశాంతంగా వినాయక నిమజ్జనం: సీఐ

మెట్‌పల్లి, సెప్టెంబరు 18(ఇబ్రహీంపట్నం): మెట్‌పల్లి సర్కిల్ పరిధిలోని మెట్‌పల్లి పట్టణ, మండలం, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మండలలో గణేష్ నిమజ్జన ఉత్సవాలు ప్రశాంతంగా ముగిసాయని మెట్‌పల్లి సీఐ నిరంజన్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. వినాయక నిమజ్జనాన్ని నిర్వాహకులు శాంతి యుతంగా జరుపుకున్నారన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సహకరించిన ప్రతిఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

మహాధర్నాను విజయవంతం చేయాలి

మెట్‌పల్లి రూరల్, సెప్టెంబరు 18: రాష్ట్రంలోని గురుకుల పాఠశాలల సమస్యలు పరిష్కరించాలని ఈనెల 28న హైదరాబాద్‌లో నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు తిరుకోవెల శ్యామ్‌సుందర్ పిలుపునిచ్చారు. బుధవారం మండల శివారులోని వెంకట్రావుపేట గ్రామంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకుల పాఠశాలలోని సమస్యలు పరిష్కరించాలని ఈనెల 22, 23న కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు అందజేస్తామన్నారు. 28న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద మహాధర్నాను విజయవంతం చేయాలని కోరారు. నాయకులు చిన్న అంజయ్య, తిరుపతి, శ్రీని వాస్, రాజేష్, హరీష్, శృతి, సుమలత, నాగసుధ, అజీజ్ పాల్గొన్నారు.

ఘనంగా ఆది శ్రీనివాస్ జన్మదిన వేడుకలు



మేడిపల్లి, కథలాపూర్‌లో కేక్ తినిపించుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

కథలాపూర్, సెప్టెంబరు 18: వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో బుధవారం కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ వద్ద కేక్ కట్ చేసి పలువురికి పంపిణీ చేశారు. అదేవిధంగా పెగ్గెర్లలో రెడ్డి జాగృతి జిల్లా అధ్యక్షుడు పూండ్ర లవకుమార్ నేతృత్వంలో పెగ్గెర్ల పాఠశాలలో విద్యార్థులకు నోట్‌బుక్స్, మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో మండల అధ్యక్షుడు కాయితి నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అజీం, జిల్లా కార్యదర్శి గోపిడి ధనుంజయ్‌రెడ్డి, రాష్ట్ర ఫిషరీస్ విభాగం కార్యదర్శి కల్లెడ గంగాధర్, రాష్ట్ర చేనేత విభాగం కార్యదర్శి పులి హరిప్రసాద్, జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు అల్లూరి దేవన్న, తదితరులు ఉన్నారు.

భీమారం: మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, టీపీసీసీ గల్ఫ్ కన్వీనర్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి, మేడిపల్లి మండల అధ్యక్షుడు ఏనుగు రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి సంబరాలు నిర్వహించారు. అనంతరం ఉచిత రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో నాయకులు నీరటి మల్లేశం, ఉరుమడ్ల లక్ష్మణ్, తోకల నర్సయ్య, పుప్పా ల కొమురయ్య, ముంజ కిషన్, ఏలేటి మహేష్ రెడ్డి, దాసరి గణేష్, ఎండీ సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

- భీమారం మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద గల్ఫ్ జేఏసీ కన్వీనర్ గుగ్గిల్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు బక్కూరి నరేష్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

మేడిపల్లి: మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి బాణాసంచాలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. పోరుమల్లలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నోట్ బుక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిగిరెడ్డి నరేష్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం జలందర్‌రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు బాదం వినోద్‌యాదవ్, నాయకులు రమేష్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కుంట నారాయణరెడ్డి, మాజీద్ తదితరులు పాల్గొన్నారు.

భూములు కోల్పోతున్న రైతులకు బహిరంగ రేటు చెల్లించాలి

మెట్‌పల్లి రూరల్, సెప్టెంబరు, 18: మెట్‌పల్లి మండలంలోని గ్రామాల మీదుగా నేషనల్ హైవే 63 భూ సేకరణలో ఇళ్లు, ఇళ్ల స్థలాలు, వ్యవసాయ భూములు కోల్పోతున్న భూ నిర్వాసితులకు బహిరంగ మార్కెటు విలువను ఇప్పించాలని రైతులు జిల్లా కలెక్టర్‌ను కోరారు. బుధవారం మండలంలోని వెల్లుల్ల గ్రామానికి చెందిన బాధిత రైతులు సమస్యను వివరిస్తూ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో తాతల కాలం నుంచి సాగు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న భూముల మీదుగా బైపాస్ రోడ్డు నేషనల్ హైవే 63 నిర్మాణం చేయడానికి అధికారులు గతంలోనే భూ సేకరణ చేశారన్నారు. అత్యధిక విలువ గల భూములను కోల్పోయి ఆర్థికంగా నష్టపోతున్నమన్నారు. ప్రభుత్వం నిర్ధేశించిన నష్టపరిహారంతో తగిన న్యాయం జరగడం లేదని, గ్రామాల్లోని బహిరంగ మార్కెట్ రేటు ప్రకారం నష్టపరిహారం ఇప్పించాలని, లేకుంటే కోల్పోతున్న భూమి రేటుకు తగ్గ భూమిని ఇవ్వాలని కలెక్టర్‌ను కోరా రు. రైతులు నష్టపోతున్న వివరాలు, సమస్యలను వివరించి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో రైతు నాయకులు మారు మురళీధర్‌రెడ్డి, నీలి గంగారెడ్డి, రాజారెడ్డి, రాజాగంగారాం, రాజేష్, బాధితులు ఉన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన సుజిత్‌రావు

మెట్‌పల్లి, సెప్టెంబరు18(ఇబ్రహీంపట్నం)/మల్లాపూర్: తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిని టీపీసీసీ డెలిగెట్ కల్వకుంట్ల సుజిత్‌రావు బుధవారం హైదరాబాద్‌లోని సీఎం నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని సీఎంకు విన్నవించినట్లు తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డితో పాటు డిప్యూటి సీఎం భట్టి విక్రమార్కను మర్యాద పూర్వకంగా ఆయన కలిసారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్‌గా ప్రభాకర్

ఇబ్రహీంపట్నం, సెప్టెంబరు 18: ఇబ్రహీంపట్నం ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్‌గా ఇల్లెందుల ప్రభాకర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ప్రభాకర్‌ను పాఠశాల సిబ్బంది ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శాలువతో సత్కారించి అభినందనాలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి క్రీడలకు అంతర్గాం విద్యార్థులు

జగిత్యాల అర్బన్, సెప్టెంబరు 18: జగిత్యాల మండలం అంతర్గాం జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన విద్యార్థులు జిల్లా స్థాయి క్రీడలకు ఎంపికయ్యారు. పాఠశాలకు చెందిన ఎ పూజ, టి కీర్తన, బి ఇందు, కె అశ్విని, జె వైశాలి, ఎస్ శరణ్య, ఎ కీర్తన, పి స్వాతి, కె దీపిక, ఎస్ హర్షవర్ధన్, ఎం మనోజ్, శ్రీహర్ష, ఎ తిరుమలేష్, ఎ స్వామిలను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సింగు సత్తయ్య అభినందించారు. జిల్లా స్థాయికి ఎంపికవడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులను అభినందించారు. ఉమ్మడి జిల్లా స్థాయిలో క్రీడా పోటీల్లో పాల్గొని రాష్ట్రస్థాయిలో పాల్గొని పాఠశాలకు పేరు తీసుకురావాలని విద్యార్థులతో అన్నారు.

రాయికల్: మండలంలోని అల్లీపూర్ పాఠశాలకు చెందిన విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. మండల స్థాయి క్రీడల్లో పాఠశాలకు చెందిన శేషిప్రియ, షర్మిల, చైత్ర, నితీష, సంజన, మాధురి, వర్షవర్షిని, మనోజ్, విశ్వేష్ ఖోఖోలో, గోవర్ధన్, రిశ్వంత్‌లు వాలీబాల్ లో ప్రతిభ కనబరిచారు. అలాగే కబడ్డీలో కుమార్, అథ్లెటిక్స్‌లో అనూష, శిరీషా, శ్రీనిధి, శేషిప్రియ, మనోజ్ మండల స్థాయిలో ప్రతిభ కనబరిచి ఈ నెల 24 నుంచి జగిత్యాలలో జరిగే జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యా రు.

'టామ్‌కామ్' దరఖాస్తులకు ఆహ్వానం

జగిత్యాల అగ్రికల్చర్, సెప్టెంబరు 18: తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్‌కామ్) వారు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి సత్తెమ్మ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వంలోని కార్మిక, ఉపాధి శిక్షణ కర్మాగారాల శాఖ కింద ఏర్పడ్డ రిజిస్టర్డ్ రిక్రూట్‌మెంట్ ఏజెన్సీ తెలంగాణ నుంచి అర్హత కలిగిన నైపుణ్యం కలిగిన సెమీస్కిల్డ్ కార్మికులకు విదేశీ ప్లేస్‌మెంట్‌ను సులభతరం చేసేందుకు కృషి చేస్తోందని సత్తెమ్మ తెలిపారు. టామ్‌కామ్ ద్వారా గల్ఫ్ దేశాలతో పాటు ఆస్ట్రేలియా, కెనడా, జర్మనీ, హంగేరి, జపాన్, పోలాండ్, రొమేనియా, యూకే వంటి దేశాలలో వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ నమోదిత ఏజెన్సీలతో భాగస్వామ్యాన్ని కుదుర్చుకుందన్నారు. టామ్‌కామ్ జర్మనీ లాజిస్టిక్స్, టెక్నికల్, హాస్పిటాలిటీ, ఫుడ్ టెక్నాలజీ వంటి రంగాల్లో ఇంటర్వ్యూలు నిర్వహిస్తుందన్నారు. ఈ ప్రోగ్రామ్స్ 2-3 సంవ త్సరాలతో పాటు స్టైఫెండ్ కూడిన అప్రెంటీషిప్ అందించడమే కాకుండా శిక్షణ పూర్తయ్యా క ఉద్యోగం కల్పిస్తూ ఆకర్షణీయమైన జీతం పొందే అవ కాశం కల్పిస్తుందని, ఈ ఉద్యోగాల కోసం అర్హత పొందేం దుకు అభ్యర్థి 28 సంవత్సరాల వయస్సు లోపు ఉండాలని, 12వ తరగతి లేదా డిప్లొమా, 60శాతం కంటే ఎక్కువ మార్కులతో డిగ్రీ పూర్తి చేసి ఉండాలన్నారు. ఫ్రెషర్స్ కూడా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు టామ్‌కామ్ వెబ్‌సైట్ లేదా మొబైల్ యాప్‌లో నమోదు చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు టామ్‌కామ్ తెలంగాణ వెబ్‌సైట్, లేదా 8125251408, 9100798204 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

ఓటర్ల జాబితా ముసాయిదాపై సమావేశం

రాయికల్/సారంగాపూర్ సెప్టెంబరు 18: గ్రామపంచాయతీ ఎన్నికలకు విడుదల చేసిన ఓటర్ల జాబితా ముసాయిదాపై ఈ నెల 19న రాయికల్, సారంగాపూర్ మండల రాజకీయ పార్టీల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులతో 11 గంటలకు ఎంపీడీవో కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవోలు చిరంజీవి, గంగాధర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే మండలంలోని అన్ని గ్రామపంచాయతీల్లో జాబితా ప్రదిర్శించినట్లు తెలిపారు. సమావేశానికి తప్పకుండా హాజరు కావాలని కోరారు.

'స్వచ్ఛత హీ సేవ'పై అవగాహన పెంచుకోవాలి



ఎఖిన్‌పూర్‌లో మానవహారం నిర్వహిస్తున్న విద్యార్థులు, మున్సిపల్ అధికారులు

కోరుట్ల రూరల్, సెప్టెంబరు 18: స్వచ్ఛత హీ సేవపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని మున్సిపల్ అధికారులు సూచించారు. బుధవారం కోరుట్ల మున్సిపల్ పరిధిలోని ఎఖీన్‌పూర్‌లో మున్సిపల్ కమిషనర్ తిరుపతి ఆదేశాల మేరకు స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పారశుధ్యంపై వ్యాస రచన పోటీలు నిర్వహించారు. తడిపొడి చెత్త వేరుచేసే విధానంపై అవగాహన కల్పించారు. పాఠశాలలో మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ గోనెల మహేష్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

మెట్‌పల్లి రూరల్: గ్రామంలోని ప్రతీ ఒక్కరు పరిశుభ్రతను తప్పకుండా పాటించాలని పంచాయతీ కార్యదర్శి నిజామొద్దిన్ అన్నారు. బుధవారం మండలంలోని ఆత్మనగర్‌లో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, గ్రామాల్లోని ప్రజలకు అవగాహన కల్పించారు. పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వైద్య, పంచాయతీ సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

కొడిమ్యాల: స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఏపీడీ మదన్‌మోహన్ అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల అధికారులు, కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎంపీడీవో స్వరూప, ఏపీవో సతీష్, ఎంపీవో వాసవి పాల్గొన్నారు.

- స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో భాగంగా కళాశాల ఆవరణలోని పిచ్చిమొక్కలను, వ్యర్థ పదార్థాలను వలంటీర్లు తొలగించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కె. వేణు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా.. పి. తిరుపతి తదితరులు పాల్గొన్నారు. వీధుల్లో చెత్త వేయమని మండల కేంద్రంలోని పాఠశాలల విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. అంతకుముందు పాఠశాల నుంచి అంగడి బజారు వరకు ర్యాలీ నిర్వహించారు.

పెగడపల్లి: స్వచ్ఛత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు తామంతా కట్టుబడి ఉంటామంటూ పెగడపల్లిలో బుధవారం మహిళలతో ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు స్వచ్ఛతా కార్యక్రమాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఎంపీవో మహేందర్, ఏపీఎం సమత, హెచ్‌ఎం లలిత పాల్గొన్నారు.

అవార్డులకు దరఖాస్తు చేసుకోవాలి

జగిత్యాల అర్బన్, సెప్టెంబరు 18: అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలోని వృద్ధులకు సేవలు అందించిన సంస్థలు రాష్ట్ర స్థాయి అవార్డుకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి భోనగిరి నరేష్ తెలిపారు. వృద్ధులో సేవలో నిమగ్నమైన వయోవృద్ధులు, సంస్థలు అవార్డు కేటగిరీలు, సబ్ కేటగిరీలు, అర్హతలు, దరఖాస్తు విధానం, క్యాలెండర్ ఆఫ్ యాక్టివిటీస్, దరఖాస్తు ఫారం వెబ్‌సైట్ నుంచి పొందాలని పేర్కొన్నారు. పూర్తి చేసిన దరఖుస్తు ఫారాన్ని సంబంధిత ధృవపత్రాలను జతపరిచి ఈ నెల 25 సాయంత్రం ఐదు గంటల్లోపు సంచాలకులు వికలాంగులు, వయోవృద్ధులు, పాస్ జెండర్ శాఖ హైదరాబాద్‌లో సమర్పించాలని, పూర్తి వివరాలకు 040-245590480, 9652394751 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

దరఖాస్తుల ఆహ్వానం

జగిత్యాల అర్బన్, సెప్టెంబరు 18: తెలంగాణ రాష్ట్ర మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ అర్హులైన మైనార్టీల కోసం వివిధ రంగాల్లో వృత్తి శిక్షణ ఇచ్చి ఉద్యోగా కల్పన కోసం వృత్తి శిక్షణ సంస్థలను నియమించడానికిగాను రాష్ట్ర ప్రభుత్వం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ఆర్ఎస్ చిత్రు తెలిపారు. ఈ వృత్తి శిక్షణ సంస్థలు జాతీయ నైపుణ్యాభివృద్ధి సంస్థ, టాస్క్, ఈజీఎం, మెప్మాతో గుర్తింపు అనుసంధానమై ఉండాలని, స్టేట్ బోర్డు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్‌తో గుర్తింపు పొంది ఉండాలన్నారు. అర్హత, ఆసక్తి గల వృత్తి శిక్షణ సంస్థలు తమ దరఖాస్తులను జిల్లా కలెక్టర్ కార్యాలయ సముదాయంలో సెప్టెంబరు 30వ తేదీలోపు సమర్పించాలన్నారు. పూర్తి వివరాలకు 7780518704 నెంబర్‌లో సంప్రదించాలన్నారు.

రేపు కలెక్టరేట్ ముట్టడి

జగిత్యాల అర్బన్, సెప్టెంబరు 18: కులగణన వెంటనే చేపట్టాలని, ఫీజుల బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 20వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్‌లను ముట్టడిస్తామని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి మునిపట్ల లక్ష్మీనారాయణ అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో బుధవారం జరిగిన బీసీ సంక్షేమ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను 20 నుంచి 42 శాతానికి పెంచాలని, విద్యార్థులకు ఫీజు బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం పిలుపు మేరకు ఈ నెల 20న రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో కలెక్టరేట్‌లు, రెవెన్యూ కార్యాలయాలను ముట్టడిస్తామని ఆయన అన్నారు. సమావేశంలో బీసీ సంఘం నాయకులు కొక్కు గంగాధర్ తిరుపురం రాంచందర్, బొమ్మిడి నరేష్ కుమార్, మారిశెట్టి సూర్యప్రకాశ్, బండపల్లి మల్లేశ్వరి పాల్గొన్నారు.

మేదరులను ఎస్టీ జాబితాలో చేర్చాలి



డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న మేదరులు

రాయికల్, సెప్టెంబరు 18: మేదరి కులస్థులను ఎస్టీ జాబితాలో చేర్చి ఆర్థికంగా చేయూతనిచ్చి అభివృద్ధికి సహకరించాలని కోరుతూ రాయికల్ డిప్యూటీ తహసీల్దార్ గణేష్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. రాయికల్ పట్టణంలో ప్రపంచ వెదురు దినోత్సవాన్ని నిర్వహించారు. మేదరి కులస్థులు పట్టణంలోని ఓ గార్డెన్‌లో సమావేశం నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ ప్రకృతిసిద్ధంగా లభించే వెదురుతో పనిముట్లు తయారు చేస్తూ జీవనం కొనసాగిస్తున్నామన్నారు. మేదరులను ఇతర రాష్ట్రాల్లో ఎస్సీ, ఎస్టీ జాబితాలో చేర్చారని, కానీ తెలంగాణ రాష్ట్రంలో మేదరులు బీసీ-ఎ జాబితాలో ఉన్నారని అన్నారు. మేదరి కులాన్ని ఎస్టీ జాబితాలో చేర్చితే ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని అన్నారు. ప్రభుత్వం స్పందించి మేదరుల అభివృద్ధికి కృషి చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో మేదరి సంఘం జిల్లా అధ్యక్షుడు ఇందూరు గంగాధర్, సలహాదారు గైని లచ్చన్న, రాయికల్ మండల అధ్యక్షుడు సిలివేరి సురేష్, పట్టణ సంఘం అధ్యక్షుడు ఊరెడి గంగాధర్, నాయకులు చిలువేరు చిన్నరా జు, శనిగారపు రాజనర్సయ్య చంద రాజనర్సయ్య, మహిళా సంఘం అధ్యక్షురాలు కనికరం రాజమణి పాల్గొన్నారు.

ధర్మపురి: మండల కేంద్రంలో మహేంద్ర సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ వెదురు దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహేంద్ర సంఘం జిల్లా కార్యదర్శి శేర్ల రాజేశం, బీజేపీ జిల్లా నాయకులు పిల్లి శ్రీనివాస్, మండల అధ్యక్షుడు మామిడిపెల్లి పోచమల్లయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు మహేశ్, పట్టణ అధ్యక్షుడు చిలివేరి రాజయ్య, ఉపాధ్యక్షుడు మామిడిపెల్లి గోపాల్, ప్రచార కార్యదర్శి గోపాల్, సత్తయ్య కుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

కొండగట్టు గిరిప్రదక్షిణ చేసిన భక్తులు

మల్యాల, సెప్టెంబరు 18: కొండగట్టు గిరిప్రదక్షిణను బుధవారం చిలుకూరి బాలాజీ స్వామి శివాలయ ప్రధానర్చకులు సురేష్ ఆత్మరామ్ స్వామిజీ ఆధ్వర్యంలో అంజన్న భక్తులు చేశారు. ప్రతి పౌర్ణమి రోజున నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంను 18వ సారి వర్షంలోనూ నిర్వహించారు. ఈ ప్రదక్షిణలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అనేక మంది భక్తులతో పాటు సామాజిక సమరసతా వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్‌జీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులబేదాలు లేకుండా సమరసతా భావంతో ప్రతిఒక్కరూ ఉండాలని అన్నారు. సంస్కృతి, సంప్రదాయాలను నేటి తరానికి నేర్పించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు.

అడవులను పరిరక్షిస్తూ, మొక్కలను పెంచుతూ ప్లాస్టిక్ రహిత వాతావరణం నిర్మాణం చేయాలని కోరారు. దేవాలయాల కేంద్రంగా సత్సంగ ప్రవచనాలు జరగాలని పేర్కొన్నారు. అనంతరం అంజన్న సన్నిధిలో పూజలు నిర్వహించారు. గతంలోని మాదిరిగానే ఓ శునకం భక్తులతో కలిసి ప్రదక్షిణలో పాల్గొంది.

'సహకార సంఘాలపై కక్ష సాధింపు ధోరణి తగదు'

పెగడపల్లి, సెప్టెంబరు 18: రైతుల అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తున్న సహకార సంఘాలపై రాజకీయ కక్షతో కక్ష సాధింపు ధోరణి చర్యలు తగవని పెగడపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఛైర్మన్ ఓరుగంటి రమణారావు పేర్కొన్నారు. సంఘం కార్యవర్గ సమా వేశం బుదవారం నిర్వమించారు. ఈ సందర్భంగా రమణారావు మాట్లాడుతూ పెగడపల్లి సహకార సంఘంతో పాటు ఆరు సహకార సంఘాల్లో బీఆర్ఎస్ చైర్మన్లు అధికారంలో ఉన్నారనే అక్కసుతో అధికారులపై ఒత్తిడి తెచ్చి ఆరు సంఘాలపై నిధులు దుర్వినియోగమయ్యాయని పేర్కొంటూ సుమోటాగా విచారణ చేపడుతున్నట్లు సహకార శాఖ అధికారులతో నోటీసులు జారీ చేయడం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్ కండువా కప్పుకున్న అధ్యక్షులు కలిగిన సంఘాలకు విచారణ లేకుండా కేవలం బిఆర్ఎస్ చైర్మన్లు ఉన్న సంఘాలపైనే విచారణకు ఆదేశించడం కక్ష సాదింపు ధోరణి కాదా అని విమర్శించారు.

ప్రతీ ఒక్కరు పౌష్టికాహారం తీసుకోవాలి



హిమ్మత్‌రావుపేటలో వంటలను పరిశీలిస్తున్న అధికారులు

కొడిమ్యాల, సెప్టెంబరు 18: ప్రతీ ఒక్కరు పౌష్టికాహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని సీడీపీవో వీరలక్ష్మి అన్నారు. పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని హిమ్మతురావుపేటలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీడీపీవో మాట్లాడారు. తల్లులు, పిల్లలు ఆరోగ్యంగా ఉండాలంటే ఆకుకూరలను ఎక్కువగా తీసుకోవాలన్నారు. రకరకాల వంటకాలను ప్రదర్శించారు. గర్భిణులకు సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచు కృష్ణారావు, తహసీల్దార్ జి రమేష్, మెడికల్ ఆఫీసర్ పరమేశ్వరీ, సీహెచ్‌వో రాజశేఖర్, డా. నవనీత పాల్గొన్నారు.

కథలాపూర్: బలవర్ధకమైన ఆహారంతోనే చిన్నారులు ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ షైమదీబేగం పేర్కొన్నారు. బుధవారం మండలంలోని గంభీర్‌పూర్ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసంలో భాగంగా చిన్నారులకు అన్నప్రాసన చేశారు. అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్ఎం, ఆయాలు పాల్గొన్నారు.

కోరుట్ల: పట్టణంలోని 27వ వార్డులో బుధవారం అంగన్ వాడీ కేంద్రంలో టీచర్లు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు శ్రీలత, రాజేశ్వరి, పావని పాల్గొన్నారు.

మల్లాపూర్: ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మల్లాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద పోషణ మాసోత్సవాలు అధికారు లు నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు అక్షరాభిషేకం చేశారు. ఐసీడీఎస్ సీడీపీవో మణెమ్మ, సూపర్ వైజర్, టీచర్లు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం..

కొడిమ్యాల: మండల కేంద్రంలోని ఓ చికెన్ సెంటర్ వద్ద బుధవారం రాత్రి రోడ్డుపై వాహనాల పార్కింగ్ చేయటంతో చికెన్ సెంటర్ సమీపంలో వాహనదారులకు, రాకపోకలు సాగించే వారికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని పలువురు ఆ కాలనీ వాసులు 100 డయల్ చేశారు. 100 డయల్ సమాచా రంతో హెడ్ కానిస్టేబుల్ అర్షరాజు కొందరు పోలీసులు అక్కడికి చేరుకున్నారు. చికెన్ సెంటర్ సమీపంలో గుమిగూడిన వారిని పోలీసులు సముదాయించారు. దీంతో గొడవ సర్దుమణిగింది.

- కొడిమ్యాల మండలంలోని తిర్మాలాపూర్‌కు ఆర్టీసీ డిపో జగిత్యాల వారు నడపుతున్న ఆర్టీసీ బస్సును ఆరు ట్రిప్పులను పెంచాలని కోరుతూ మాజీ సర్పంచు చెట్టుపల్లి హరెందర్ ఎమ్మెల్సీ టి జీవన్‌రెడ్డి, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు వినతిపత్రం అందించారు.
- కొడిమ్యాల మండల కేంద్రంలోని సంపద వనాలను ఏపీడీ మదన్‌మొహన్ పరిశీలించారు. ఏపీవో సతీష్, ఈసీ రమాపతి పాల్గొన్నారు.

ధర్మపురి: ధర్మపురి క్షేత్రంలోని రామలింగేశ్వర స్వామి ఆలయం ఆవరణలో దేవస్థానం, శారదా మహిళా మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన భాగవత సప్తాహం కార్యక్రమం బుధవారం ముగిసింది. భాద్రపద మాసం పురస్కరించు కుని ఈ నెల 11 నుంచి 18 వరకు బ్రహ్మశ్రీ పాలెపు భరత్‌శర్మచే శ్రీ మద్భాగవతం పురాణం ప్రవచన కార్యక్రమాన్ని నిర్వహించారు.